अनुक्रमांक------------------

नाम---------------------------

914

# Model Paper 2024

## Class- 10 तेलुगु

Time: 3. Hours and 15mts. Max. Marks: 70

Note: 1. Starting 15mts time for understand your Question Paper.

2. This Question Paper is TWO Parts. Khand अ and ब.

3. In Khand अ 20 Multiple Choice Questions are here. Among them Write Correct answer in your MCQ Answer Book.

In Khand ब Descriptive Questions are available.

### खण्ड - अ

(बहुविकल्पीय प्रश्न/ Multiple Choice Questions) 1x20=20 Marks

1. అట జని కాంచె భూమిసురుడంబరచుంబిశిరస్సరజ్ఝరీ ఈ పద్యపాదంలోని వృత్తము పేరు గుర్తించుము.

   A. చంపకమాల

   B. ఉత్పలమాల

   C. మత్తేభము

   D. మత్తకోకిల

2. శార్దూల వృత్త పద్యంలోని యతిస్థాన సంఖ్యను తెలుపుము.

A. 10

B. 11

C. 13

D. 14

3. భ ర న భ భ ర వ అనే గణాలతో కూడిన వృత్త పద్యమును గుర్తించుము.

A. శార్దూలము

B. మత్తేభము

C. చంపకమాల

D. ఉత్పలమాల

4. రాజధర్మాన్ని తెలియజేసినవారి పేరు ఏమిటి?

A. దాశరధి

B. సుధర్ముడు

C. అధర్ముడు

D. సుదర్శనుడు

5. కన్యక అనే పద్యభాగ రచయిత ఎవరు?

A. గురజాడ

B. వెలుగుజాడ

C. అడుగుజాడ

D. బెజవాడ

6. సత్యనిష్ఠ పాఠము ఏ గ్రంథమునుండి తీసుకున్నారు?

A. పాండవీయము
B. పావనీయము
C. నరసభూపాలీయము
D. భోజరాజీయము

7. **శిశువు కవితను** రాసిన కవి పేరేమిటి?

A. కరుణశ్రీ
B. శ్రీశ్రీ
C. జాషువా
D. సినారె

8. **జీవిత చరిత్రలో** నుండి తీసుకున్న మీ పాఠ్య భాగం పేరు ఏమిటి?

A. రిక్షావాడు
B. తుది విన్నపము
C. సొంత పుస్తకము
D. రాజు

9. **నా తెలంగాణ కోటి రతనాల వీణ** అని వ్రాసిన ప్రసిద్ధ కవి ఎవరు?

A. కోవెల సంపత్కుమారాచార్యులు
B. దాశరధి రంగాచార్యులు
C. దాశరధి కృష్ణమాచార్యులు
D. నందూరి రామకృష్ణమాచార్యులు

10. గంగానదిని భూలోకానికి రప్పించి తమ పితృదేవతలకు ముక్తి కలిగించిందెవరురు?

A. సగరుడు
B. వ్యాసుడు
C. అగస్త్యుడు
D. భగీరథుడు

11. **ఈ మహాకవి 1895** వ సంవత్సరంలో జన్మించాడు
A. సి. నారాయణ రెడ్డి
B. బమ్మెర పోతన
C. గుఱ్ఱం జాషువా
D. దువ్వూరి రామిరెడ్డి

12. **నాదు పసిడి కొండ! నా రత్నమ!**ఈ కవిత్వ మాటలున్న పాఠ్యభాగం పేరు!
A. శిశువు
B. హితోక్తి
C. సత్యనిష్ఠ
D. కన్యక

13. **తెలుగు సాహిత్యంలో** మొదటి జ్ఞానపీఠి ఎవరు?
A. రావూరి భరద్వాజ
B. విశ్వనాథ సత్యనారాయణ
C. సి. నారాయణ రెడ్డి
D. పుట్టపర్తి నారాయణాచార్యులు

14. కాకతీయరాజ వంశంలో రాజ్యాన్ని పాలించిన **వీరనారి** ఎవరు?

A. పద్మావతి
B. అహల్యాబాయ్
C. ఝాన్సీ లక్ష్మీబాయ్
D. రుద్రమదేవి

15. **సొంత పుస్తకం** పాఠ్యభాగాన్ని రాసిందెవరు?

A. కందుకూరి
B. నార్ల
C. విశ్వనాథ
D. త్రిపురనేని

16. ఆంధ్ర రాష్ట్రంకోసం **ప్రాణ త్యాగం** చేసిన **మహోన్నతుని** గుర్తించండి.

A. టంగుటూరి ప్రకాశం పంతులు గారు
B. తెన్నేటి విశ్వనాథంగారు
C. పొట్టి శ్రీరాములు గారు
D. బెజవాడ గోపాల రెడ్డిగారు

17. వీటిలో **లఘు నాటికను** గుర్తించండి?

A. తుది విన్నపం
B. తువ్వాలు
C. సుధర్ముడు
D. రిక్షావాడు

సూచన: ఈ గద్య భాగం చదివి కింద ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి.

ఒక ముసలివానికి ముగ్గురు కుమారులున్నారు. ముగ్గురూ వ్యవసాయంలో తండ్రికి సాయంచేస్తూండేవారు. ఆ ముదుసలి జీవితమంతా భూమిని నమ్ముకుని వ్యవసాయం చేసి, పంటలు బాగా పండించి ధనం సంపాదించాడు. ముసలివాడు కావడంతో శక్తి తగ్గి, మంచానబడి, తాను చనిపోయే దశకు చేరుకున్నట్లు నమ్మకం కలిగింది. ఇంత కష్టపడి ఆర్జించిన సంపద దుర్వినియోగం కాకూడదని నిశ్చయించుకున్నాడు. తన ముగ్గురు కొడుకుల్లో ఎవడు తెలివిగలవాడైతే, అతనికి ఆస్తి అప్పగిందామనుకున్నాడు.

ప్రశ్నలు

18. ముసలివానికి కొడుకులు ఎంతమంది ?

A. ఒకరు
B. ఇద్దరు
C. నలుగురు
D. ముగ్గురు

19. ముసలి వాడు ఏ దశలో ఉన్నాడు?

A. శక్తి తగ్గి
B. మంచంపట్టి
C. చనిపోయే దశలో
D. పైనున్న అన్నిదశలూ

20. ఆస్తి తన కొడుకులలో ఎవరికి అప్పగిద్దామని నిశ్చయించుకున్నాడు ?

A. తెలివిగలవానికి
B. తెలివి తక్కువ వానికి
C. మొదటి ఇద్దరికీ
D. ముగ్గురు కొడుకులకీ

# खण्ड - ब

## वर्णनात्मक पत्र

## उपखण्ड - क 24 Marks

1. ఈ వచన భాగంలోని భావమును వివరించి శీర్షికను పెట్టుము. 5

మన దేశానికి యువతే అసలైన సంపద. దేశంలోని పంట పొలాలు, నదులు, వాటిపై నిర్మించిన ఆనకట్టలు వంటివి మాత్రమే అసలైన సంపద కాదు. కర్మాగారాలు, కార్మికులు, వ్యాపారస్తులు, అధికారులు, అధ్యాపకులు, పాలకులు వంటి వారందరూ చిత్తశుద్ధితో తమ విధులు నిర్వహిస్తేనే, దేశ ప్రగతి సాధ్యము అవుతుంది. ప్రజలందరూ ఆరోగ్యవంతులుగా జీవిస్తేనే యువతకు సరైన మార్గ నిర్దేశనం లభిస్తుంది. అందుకే యువత తరగతి గదులనుండే నిజాయితీ, చిత్త శుద్ధి, శుభ్రత, క్రమ శిక్షణ వంటి మంచి లక్షణాలు అలవరచుకుని, దేశాభి వృద్ధికి పాటుపడాలి.

2. ఈ కింది వానికి సందర్భమును తెలుపుము. 4

"నాది నల్గొండ జిల్లాలోని ఒక చిన్న గ్రామము. ఆ గ్రామములో నివసించు వారిలాగా, నేనూ వ్యవసాయము చేసుకుని పొట్ట పోషించుకునే వాడిని."

3. ఈ కింది వానిలో **ఒకదానికి** 100 పదములలో వ్యాసం రాయండి. 6

1. దసరా పండుగ
2. వినోద యాత్రలు
3. APJ అబ్దుల్ కలామ్

4. ఈ కింది వానిలో **మూడు** సంధి పదాలను విడదీసి రాయండి. 1x3=3

1. రామాలయం
2. అమ్మమ్మ
3. సూర్యోదయము
4. మాయమ్మ
5. తద్విద్య
6. ఎక్కడెక్కడ

5. ఈ కింది వానిలో **మూడు** పదాలకు విగ్రహవాక్యాలు రాయండి. 1x3=3

1. నలుదిక్కులు
2. అలకనందానది
3. త్రినేత్రుడు
4. అన్నదమ్ములు
5. రామరాజ్యము
6. సీతాపతి

6. ఈ కింది వానిలో **మూడింటికి** అలంకారముల పేర్లు రాయండి. 1x3=3

1. ఆమె ముఖము చంద్ర బింబవలె అందము ఉన్నది.
2. ఆ నగరంలోని మేడలు ఆకాశమును తాకుచున్నవి.
3. కథా నాయిక ముఖము చంద్రబింబమువలెనున్నది.
4. అతడు తన కావ్యకన్యను మంత్రిగారికి అంకితమిచ్చెను.
5. ఉద్యానవనములోని లేళ్ళు చెవులు రిక్కించి, బెదురు చూపులతో, చెంగు చెంగున గంతులు వేయుచున్నవి.
6. ఆ ఊరిలోని భవనాలు సూర్య చంద్రుల రాకపోకలకు అడ్డయినాయి.

## उपखण्ड - ख 26 Marks

7. కందుకూరి జీవిత చరిత్రలో నీవు నేర్చిన భావాలు వివరించుము. 4

**లేదా**

సుధర్ముని రాజతంత్రంలోని మంచి – చెడులను విశదీకరించుము.

8. నార్ల వెంకటేశ్వరరావు రాసిన సొంతపుస్తకంలోని సారాంశాన్ని రాయుము. 4

**లేదా**

గోపీచంద్ వర్ణించిన రిక్షావాడి బతుకు చిత్రంలోని తపనను తెలుపుము.

9. సత్యనిష్ఠలోని సామాజిక , నైతిక విలువలు వివరించుము. 5

**లేదా**

హితోక్తి పద్యభాగ సారాంశాన్ని ఆవిష్కరించుము.

10. శిశువుకవితా ఖండికలోని రామణీయకతను క్లుప్తముగా రాయుము. 4

**లేదా**

కన్యక కవితలో రాజు చేసిన దుర్మార్గాలు సంగ్రహంగా రాయుము

11. ఈ కింది పద్యాలలో ఒకదానికి సందర్భ సహిత వ్యాఖ్య రాయండి. 5

1. చిమ్మ చీకటిలో తూర్పు సెమ్మె మీద
దివ్వె యొక్కటి వెలిగించి, రువ్వినావు
వెలుతురుల బాకు నాకాశవీధిలోన
ఎవ్వరయ్యా! ప్రగాఢ సాహిత్యమూర్తి.

2. ముక్కుపచ్చలారిపోయి ప్రాయము వచ్చి
చదువు సంధ్య నేర్చి బ్రతుకునపుడు
నాదు పసిడి కొండ! నా రత్నమ! అని తల్లి
పలుకు పలుకుల నితడు నిలుపుకొనునె?

12. తువ్వాలు నాటికలోని పాత్రపోషణ తీరుతెన్నులు వర్ణించుము 4

లేదా

కౌముదీమహోత్సవ కథా సారాంశాన్ని వివరించుము.

–XXX–